నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం 7 ఫిబ్రవరి 2024 పేజీలు 8
పల్నాడు జిల్లా

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

## అష్ట దిగ్బం'ధనం' చేసి
# వైసీపీకి చెక్ పెట్టాలని వ్యూహం

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసిపికి చెక్ పెట్టాలన్న నిర్ణయంలో భాగంగా ప్రతిపక్ష టిడిపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే వైసిపిలో బలమైన వికెట్లు రాలుతోన్న నేపధ్యంలో దానిని అనుకూలంగా తీసుకుని వైసిపికి చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగా వైసిపి అసంతృప్తులను తన వైపుకు తిప్పుకుని వారితోనే దిగ్భం'ధనం' చేయాలని నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం అందులోంది. ఇప్పటికే ఆ పార్టీ ఎంపి లావు కృష్ణదేవరాయలు పార్టీ, ఎంపి పదవికి రాజీనామా చేసిన నేపధ్యంలో ఆయన బాటలో ప్రస్తుతం వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి ఖార్జునరావు టిడిపిలో చేరడం దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది.సోమవారం వైసిపి ఉబీపార్టీకీ రాజీనామా చేసిన మక్కెన ఆ తరువాత టిడిపి జిల్లా అధ్యక్షుడు వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు కలిశారు. రానున్న ఎన్నికల్లో కలిసి కట్టుగా బొల్లా బ్రహ్మనాయుడిని ఓడించాలన్న భావనతోనే ఆయనను కలిసినట్లు ఆయన వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. ఇదిలావుండగా వైసీపీ పార్టీకి ఎంపి పదవికి రాజీనామా చేసిన ఎంపి లావు కృష్ణదేవరాయలు 11 లేది 12 న టిడిపిలో లాంచనంగా చేరనున్నట్లు సమాచారం. అయితే ఎంపి లావు బాటలోనే ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా నడవనున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. కాగా ఎంపీ

మిగతా 3వ పేజీలో




**వైసీపీలో రాలుతోన్న బలమైన వికెట్లు**

- ఎంపీ లావు, మాజీ ఎమ్మెల్యే మక్కెన అవుట్
- ఎంపీ లావు టిడిపి చేరిక ఇక లాంఛనమే
- 8న పిడుగురాళ్లలో ఎమ్మెల్సీ జంగా ఆత్మీయ సమావేశం
- టీడీపీలో చేర్చేందుకు 5వేల కుటుంబాలు టార్గెట్..?





## అభివృద్ధితో.. గ్రామాలపాడు
# రూపురేఖలే మారాయి

- మాయ మాటలు చెప్పే టిడిపికి.. పనిచేసే వైసిపి తేడా చూడండి
- అన్ని రంగాలలో గామాలపాడు అభివృద్ధి
- రానున్న ఆరు మాసాల కాలంలో ఇంటింటికి నల్లా
- సచివాలయ వ్యవస్థతో ఇంటి ముంగిటకే పాలన
- వాలంటీర్ వ్యవస్థతో ఇంటికి చేరుతున్న సంక్షేమం
- గామాలపాడులో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** అభివృద్ధితో గ్రామాలపాడు రూపురేఖలే మారిపోయాయని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు సర్పంచ్ జంగా సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ, మాయ మాటలు చెప్పి తప్పించుకునే చంద్రబాబు ప్రభుత్వానికి.. చెప్పిన వాగ్దానాన్ని తూచ తప్పకుండా పాటిస్తూ డ్వాక్రా మహిళలకు చేయుచునందిస్తున్న వైసిపి ప్రభుత్వానికి తేడా చూడాలనిమహిళలకు సూచించారు. 2014లో డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రుణమాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు ఒక్క పైసా ఇవ్వకుండా చేతులు దులుపుకొని చేతులు దులుపుకున్నా రన్నారు. గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి మండలంలోని గ్రామాలపాడులో

మిగతా 3వ పేజీలో

**నరసరావుపేట మేజర్ న్యూస్**

నరసరావుపేట నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఒకపక్క ప్రతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయి. వైసిపి మాత్రం సింహం సింగిల్ గా వస్తుంది అన్నా సినిమా డైలాగ్ మాదిరిగా ఒంటరిగా రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో నరసరావుపేట నియోజకవర్గంలో అధికార పార్టీ వైసిపి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటుందని విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటికే డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వ్యతిరేకులు ఏకమయ్యారు. వీళ్ల స్థానిక ఎమ్మెల్యే పట్ల అసంతృప్తితో ఉన్నారే కానీ పార్టీపై వ్యతిరేకతతో లేరు. పార్టీకి అనుకూలంగా ఉంటూ ఎమ్మెల్యేకు అతి సన్నిహితంగా మెలిగే మిట్టపట్టి రమేష్ వల్ల పార్టీ కి నష్టం చేకూరే అవకాశం ఉందని స్థానికుల అభిప్రాయం. నరసరావుపేట నియోజకవర్గంలో మిట్టపల్లి రమేష్ సామాజిక వర్గం

మిగతా 3వ పేజీలో

## నరసరావుపేట వైసీపీకి
# నష్టం చేకూరుస్తున్నది ఎవరు..?

**–వైసీపీకి దూరం**

నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల అధినేత మిట్టపల్లి రమేష్ వల్ల వైశ్య సామాజిక వర్గం వైసీపీకి దూరం అవుతున్నారు అని నియోజకవర్గంలో బలంగా చర్చ వినిపిస్తుంది. మిట్టపల్లి రమేష్ వైశ్యా కమ్యూనిటీని అడ్డం పెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చారు. తొలుత తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. ప్రస్తుతం ఈయన చుట్టూ ఉన్న వాళ్ళలో ఎక్కువమంది తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీకి వచ్చిన నేతలే ఉన్నట్లుగా తెలుస్తుంది. మున్సిపల్ చైర్‌పర్సన్ అవ్వాలనే కాంక్షతో పలుసార్లు ప్రయత్నం చేశారు. మున్సిపాలిటీ వార్డుల పునర్విభజన వల్ల నరసరావుపేట మున్సిపాలిటీ ఎన్నికలు జరగలేదు. దాంతో ఆయన ఎమ్మెల్యేకు అతి సన్నిహితంగా మెలిగి పల్నాడు జిల్లా పట్టణ అభివృద్ధి సంస్థ (పౌడ) చైర్మన్ గా ఎంపికయ్యారు.



## ఎన్ పిఐ రిజిస్ట్రేషన ప్రక్రియను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

"నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు" లో భాగంగా ప్రతి ఒక్కరికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చెప్పారు. "జగనన్న" ఇళ్ల పట్టాల పంపిణీ, శాశ్వత భూ హక్కు కలిగేలా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సత్తెనపల్లి పట్టణంలోని ఐదు, ఏడు తదితర సచివాలయాలను సందర్శించారు. విలేజ్ రెవిన్యూ అధికారులకు, వార్డ్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ... సర్వర్ వస్తున్నపుడు ఎన్పిఐ ప్రక్రియను వేగవంతం చేయాలని, సమయాన్ని వినియోగించుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రజలు ఎవరూ కూడా తొందరపాటు పడాల్సిన అవసరం లేదని, అందరికీ రిజిస్ట్రేషను జరుగుతాయన్నారు. ఆయన వెంట ఆర్డీఓ మురళి కృష్ణ, మునిసిపల్ కమిషనర్ షమ్మీ, సిబ్బంది ఉన్నారు.

## "దేశం" తీర్థం పుచ్చుకున్న బంగారం చేతి వృత్తిదారులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వర్ణకార సంఘం వారు మున్సిపల్ మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశంలో చేరారు. బంగారం చేతి వృత్తి చేసుకునే 50 కుటుంబాలు వారు మంగళవారం మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారిని పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా "కన్నా" ఆహ్వానించారు.

## సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఏ ఈ ఆర్ ఓ లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

జిల్లా ఎన్నికల అధికారి-పల్నాడు వారి ఆదేశాల మేరకు సత్తెనపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం లో సత్తెనపల్లి నియోజకవర్గంలోని అందరు ఏ ఈ ఆర్ ఓ లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మంగళవారం నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, ఓటర్ల నమోదు అధికారి 98-సత్తెనపల్లి వి.మురళీ క్రిష్ణ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఎస్ ఆర్-2024 లో భాగంగా జనవరి 22న ప్రచురించబడిన తుది ఓటర్ల జాబితాపై, ఇప్పటి వరకు చేయబడిన దరఖాస్తు లపై తీసుకున్న చర్యల వివరాలు, నియోజకవర్గ స్థాయి లో గతంలో ఫైనల్ పబ్లికేషన్ నుండి ఇప్పటి వరకు చేర్చబడిన, తొలగింపబడిన, సవరింపబడిన ఓటర్ల వివరాలు తెలియజేశారు. నియోజక వర్గం లోని గుర్తింపు పొందిన పార్టీ ప్రతినిధుల సూచనలు, సలహాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి తహశీల్దార్ సి.హెచ్. ఉష కమీషనర్ కె .షమ్మీ, నకరికల్లు తహశీల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ, ముప్పాళ్ళ ఉప తహశీల్దార్ సి . లక్ష్మీ ప్రసాద్, రాజుపాలెం ఉప తహశీల్దార్ ఎ .నళిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాత పింఛను అమలు చేసే వారికే మద్దతు : యుటిఎఫ్




వినుకొండ, మేజర్‌న్యూస్

పాత పింఛను అమలు చేసే వారికే ఉద్యోగ ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్ తెలియజేశారు. యుటిఎఫ్ వినుకొండ ప్రాంతీయ కార్యాలయం, నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి ఆర్. అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఓట్ ఫర్ ఓ పి ఎస్ గోడ ప్రతులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు ఈ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఓ పి ఎస్ ను అమలు చేస్తామని తెలుపుతారో వారికే ఉద్యోగుల మద్దతు ఉంటుందని తెలియజేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కని సుప్రీంకోర్టు సైతం తీర్పుని చ్చిందని, పాత పింఛను కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలు ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని అన్నారు. ఇటీవల కాలం పాత పింఛను ఇస్తామన్నా వారికే అనేక రాష్ట్రాలలో ఎన్నికలలో గెలిచాయనే విషయాన్ని ఆంధ్రప్రదేశ్లోని పార్టీలన్నీ గుర్తించాలన్నారు పాత పింఛను సాధన కొరకు, ఈ న్యాయమైన డిమాండ్ ను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లి వారి మద్దతు కూడగట్టడానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి . రవిబాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఎ.జిలానీ, రాష్ట్ర కౌన్సిలర్స్ యమ్. పోలయ్య, సీనియర్ నాయకులు ఎ.నాగేశ్వరరావు, జి. నాగేంద్రుడు, బి. ప్రభాకరరావు, ఇ. వెం కటరెడ్డి, జె.వి. నారాయణ, వినుకొండ మండల బాధ్యులు డి. మస్తాన్, బి. గోవింద్ నాయక్, నూజెండ్ల బాధ్యులు సిహెచ్. మల్లికార్జున, ఐ. రామిరెడ్డి, ఈపూరు బాధ్యులు ఎ. నాగేశ్వరరావు, పి. రమేష్ బాబు, జి. రామారావు, శావల్యాపురం బాధ్యులు చిన్న కోటేశ్వరరావు, జి. ప్రసాద్, డి. రవికుమార్, బొల్లాపల్లి బాధ్యులు గోపి, శివారెడ్డి, రాజశేఖర్ యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ "తమ్మినేని" దోరణి ఆక్షేపణీయం: టీడీపీ లీగల్ సెల్ ఆరోపణ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రాజ్యాంగ బద్ధమైన అసెంబ్లీ స్పీకర్ దోరణి ఇటు అసెంబ్లీ లోను, అసెంబ్లీ బయట ఎక్కడా కూడా హుందా తనం లేకుండా, పక్షపాత ధోరణితో, అధికార- రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి వలే నడుచుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సత్తెనపల్లి టి. డి.పి లీగల్ సెల్ పేర్కొంది. సత్తెనపల్లి పట్టణంలోని ఎన్.టి.ఆర్ భవన్ నందు లీగల్ సెల్ నాయకులు మాట్లాడారు. ఈ సం దర్భంగా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య మాట్లాడుతూ... ఆధునిక దేవాలయం అయిన రాష్ట్ర అసెంబ్లీలో రాజ్యాంగ బద్దంగా నియమించబడిన స్పీకర్ తమ్మినేని సీతారాం ఒక రాజకీయ పార్టీ నాయకునిగా అసెంబ్లీ లో ఆయన వ్యవహరిస్తున్నారు తప్పా... ఆ పదవి రాజ్యాంగ బద్ధమైన పదవి అని ఆయన ఏనాడూ భావించిన దాఖలాలు లేవని విమర్శిం చారు. మరీ అసెంబ్లీ బయట అయితే అధికార పార్టీ నాయకుడు లాగానే ఆయన మాటలు మాట్లాడుతున్నారని, ఆయన హుందా తనం కాపాడుకోవాలన్నారు. మంగళవారం ఆయన అసెంబ్లీ లో వ్యవహరించిన తీరు చాలా ఆక్షేపని యంగా ఉందన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు అనుమోలు జయరాం, పూజల వెంకట కోటయ్య, కొల్లా వెంకటేశ్వరరావు, బత్తుల ఆదినారాయణ, దివ్వెల శ్రీనివాసరావు, బొక్కా సంగీతరావు, షేక్ జానీ ఖాజావలి, గుంటూరు వసంత పాల్గొన్నారు.

## భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి: బార్ కౌన్సిల్ సభ్యులు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకొచ్చిన భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. "ప్రజల స్థిరాస్తులకు చట్టబద్ద రక్షణ లేని భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని (యాక్ట్ .27 ఆఫ్ 2023) ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని" బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు సత్తెనపల్లి బార్ అసోషియేషన్ సభ్యులు చేపట్టిన రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని ప్రారంభించి ఆయన ప్రసంగించారు. ప్రజాకంఠక చట్టాలను వక్తలందరూ ముక్తకంఠంతో రద్దుచేయాలని డిమాండ్ చేశారు. తొలుత దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు చిలకా చంద్రశేఖర్, కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, బయ్యవరపు నరసింహారావు, బొక్కా సంగీతరావు, కూచిపూడి పూర్ణాలకు నల్ల కండువాలను కప్పి దీక్షలను ప్రారంభించారు. గుంటూరు సీనియర్ న్యాయవాదులు నీలం రామ్మోహన్ రావు, పాలడుగు వెంకటేశ్వరరావు, వి. వెంకటరెడ్డి, ప్రసాద్ లు ప్రసంగించి భూహక్కు చట్టం గురించి సామాన్య ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు పి .వి. నరసింహశాస్త్రి, బి.ఎల్. చిన్నయ్య, జి అజయ్ కుమార్, ఎన్. వెంకటేశ్వర్లు, ఎం.వి. సుబ్బారెడ్డి, బి.ఆదినారాయణ, బాబూరావు, ఎం . అనిల్ కుమార్, బంకా తిరుపతయ్య పాల్గొన్నారు.

## మస్తాన్ వలి ను పరామర్శించిన ఎల్ ఎస్ ఆర్



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని 30 వ వార్డ్, సంజయ్ గాంధీ నగర్ లో అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ వినుకొండ : పట్టణంలోని 30 వ వార్డ్, సంజయ్ గాంధీ నగర్ లో అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ మస్తాన్ వలి ను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు అనంతరం డాక్టర్ గోరంట్ల వీరాంజనేయులు అందజేసిన ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోని ప్రతి క్రియాశీలక కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మనోధర్యంతో ఉండాలి అన్నారు. పార్టీ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి మరింత సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. వారితో పాటుగా నలబోతుల శ్రీను, కొండ్రముట్ల సుభాని , మరిడి సురేష్, వీరగంధం ప్రశాంత్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కే. అశోక్ నాయక్, పల్లె దేవిడ్, అనిల్, శ్రీను, కామిశెట్టి మహేష్, తన్నీరు ఆంజనేయులు, మరియు 30 వ వార్డు తెదేపా కార్యకర్తలు పాల్గొ న్నారు. శ్రీనివాసరావు అనంతరం డాక్టర్ గోరంట్ల వీరాంజనేయులు అందజేసిన ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోని ప్రతి క్రియాశీలక కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మనోధర్యంతో ఉండాలి అన్నారు. పార్టీ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి మరింత సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. వారితో పాటుగా నలబోతుల శ్రీను, కొండ్రముట్ల సుభాని , మరిడి సురేష్, వీరగంధం ప్రశాంత్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కే. అశోక్ నాయక్, పల్లె దేవిడ్, అనిల్, శ్రీను, కామిశెట్టి మహేష్, తన్నీరు ఆంజనేయులు, 30 వ వార్డు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 10, 11 తేదీల్లో "కొండవీడు కోట" ఉత్సవాలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కొండవీటి కోట పర్యాటక కేంద్రం వద్ద ఈ నెల 10, 11వ తేదీల్లో "కొండవీడు ఫెస్ట్ - 2024" పేరుతో పండుగ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ తెలిపారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కొండవీడు ఫెస్ట్ – 2024 లో పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి ప్రియులు, పర్యాటక ప్రియులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ పండుగలో హెలికాప్టర్ ను ఎక్కాలనే కోరికను తీర్చేందుకు సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలను నిర్ణయించి రూ. 4000లకు ఏర్పాటు చేశామని అన్నారు. దీనితోపాటు రూ. 2000 లకే పారా మోటార్స్, రూ. 500లకే హాట్ బెలూన్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.
పర్యాటక పరంగా అమరావతి, కొండవీడు కోట, కోటప్పకొండ, నాగార్జున సాగర్, ఎత్తిపోతల, పులిచింతల, దైద, గుత్తికొండ బిలం, చేజర్ల, దుర్గి శిల్పకళ, మాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయం, వెన్న ముద్ద వేణుగోపాల స్వామి టెంపుల్ (చంఘిజ్ ఖాన్ పేట) ఇలా ఎన్నో పర్యాటక ప్రాంతాలకు నిలయం పల్నాడు జిల్లాగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాల తరహాలో చిన్నపిల్లల కోసం ప్లే ఏరియా ను ఏర్పాటు చేస్తున్నామన్నారు, ప్రత్యేకంగా పిల్లల కోసం తెప్పిస్తున్నామన్నారు. పూల తోటలతో పాటు ఇసుకను ఏర్పాటు చేయించి అందులో సైతక శిల్పం తరహాలో ఆర్ట్ గీసేలా ఏర్పాటు చేస్తామన్నారు.వీటితోపాటు చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా డాన్స్ ప్రోగ్రాములు ప్రత్యేకంగా డయాస్ ఏర్పాటు చేసి అందులో క్లాసికల్, వెస్ట్రన్ పోటీలను పెట్టడం జరుగుతుందన్నారు, ఇందులో ఎంపిక కమిటీ (జడ్జెస్)ఉంటుందన్నారు.వీటిలో ప్రథమ రూ. 10,116, ద్వితీయ రూ. 5,116,తృతీయ బహుమతులు రూ.2.500లు ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.కొండవీడు కోట-2024 లో ఉత్సాహంగా పాల్గొనే వారికి అన్ని వసతులను కల్పిస్తున్నట్లు, క్రీడలతోపాటు, ఆహ్లాదకరమైన, సహస కృత్యాలు, ఆటలు, ఫుడ్డు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు, ఎవరు ఇక్కడికి వచ్చినా, వారి మదిలో గుర్తుండి పోయేలా "కొండవీడు "ఫెస్ట్-2024" తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

## నరసరావుపేట వైసీపీకి నష్టం చేకూరుస్తున్నది ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

ఐనా వైస్యలవి దాదాపు 16,000 ఓట్లు ఉన్నాయి. వీళ్ళు అత్యధికంగా నరసరావుపేటలో ఉన్నారు. వ్యాపార రంగం వీళ్ల అధీనంలో ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఓట్లు దాదాపుగా వైసిపికి 60 శాతం పోలయ్యాయి. నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ గెలుపు ఓటములను నిర్ణయించేది ప్రధానంగా వీళ్లే. రాజకీయ పార్టీ నేతలు మిగతా సామాజిక వర్గాల ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతున్నారు అని అంచనా వేయగలుగుతారు. కానీ వైశ్య సామాజిక వర్గాన్ని అలా అంచనా వేయడం కష్టం. వీళ్లు సైలెంట్ గా ఉండి ఎలక్షన్లో ఏ పార్టీ గెలవాలనేది నిర్ణయిస్తారు.

**-వ్యాపారస్తుల నుంచి వసూళ్లు**

నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో దాదాపు 70 అసోసియేషన్లు ఉన్నాయి. వీళ్ళు ఏ పార్టీలో ఉన్న కలిసి వ్యాపారాలు చేస్తూ ఉంటారు. అయితే మిట్టపల్లి రమేష్ ఈ వ్యాపార వర్గాల నుంచి భారీగా లంచాలు వసూలు చేస్తున్నారని నియోజకవర్గంలో విమర్శలు ఉన్నాయి. ఈ విమర్శలకు తావిచ్చినట్లుగా పౌడ చైర్మన్ పదవి చేపట్టిన సందర్భంగా ప్రమాణ స్వీకార మహోత్సవం పట్టణంలో భారీగా నిర్వహించారు. భారీగా జన సమీకరణ చేసి, బైకు ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మొత్తానికి వ్యాపార వర్గాల నుంచి నగదు వసూలు చేశారని స్థానికంగా అనుకుంటున్నారు. అదేవిధంగా మిట్టపల్లి రమేష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలు అన్నిటికీ కూడా వైశ్య వ్యాపారవేత్తల నుంచే భారీగా నగదు వసూలు చేశారని అనుకుంటున్నారు. అదేవిధంగా వ్యాపారుల నుంచి బిజినెస్ పర్సంటేజీలు వసూలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యేకి కూడా అప్పజెప్తున్నట్లు నియోజకవర్గంలో చర్చి నడుస్తుంది. ఈ విధంగా మిట్టపల్లి రమేష్ వ్యవహరిస్తున్న తీరు పట్ల వైశ్య సామాజిక వర్గంలో అసంతృప్తి నెలకొని ఉంది. వైసీపీకి గత ఎన్నికల్లో 60 శాతం ఓట్లు పోలవ్వగా 2024 ఎన్నికల్లో 40శాతం ఓట్లు కూడా పోలయ్యే పరిస్థితి లేదని విశ్లేషకులు అభిప్రాయం. ఇప్పటికైనా వైసీపీ ఈ లోపాలను సరి చేసుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బిజెపి నాయకుల వార్డు సందర్శన కార్యక్రమం

**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని సీనియర్ బిజెపి మహిళా నేత అన్నమ్మ వార్డు లో మంగళవారం సాయంత్రం బిజెపి నాయకులు వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నేత బొగ్గవరపు మస్తాన్ రావు, మాచర్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నాసరయ్య హాజరయ్యారు. ప్రధాని మోడీ 10 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న కేంద్ర పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే మహిళలు తెలిపిన వివిధ సమస్యలను విన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, ఎస్సీ మోర్చా జిల్లా నేత విజయ్ కుమార్ , జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో గ్రామాలపాడు రూపురేఖలే మారాయి







(మొదటి పేజీ తరువాయి)

డ్వాక్రా సంఘాలు ఉన్నాయని, అప్పటికి రుణం 62 లక్షలు ఉన్నాయన్నారు. 2019 వరకు ఉన్న చంద్రబాబు నాయుడు ఒక్క పైసా రుణమాఫీ కూడా చేయలేదన్నారు 2019లో డ్వాక్రా సంఘాల రుణాలు 18 వేల కోట్లు ఉన్నాయని, వాటి నాలుగు దఫాలుగా చెల్లించి వడ్డీ రుణం తీరుస్తాను అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అనుకున్న విధంగా రుణాలు తీర్చారన్నారు.102 గ్రూపులలో 1000 మందికి రూ.1.40 కోట్లు మాఫీ చేశారన్నారు. నవరత్నాల ద్వారా అనేక పథకాలను ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి అనుకున్న విధంగా ఆ పథకాలను అమలు చేశారన్నారు రైతు భరోసా పథకం కింద ఈ 57 నెలల్లో ఒక గామాలపాడు లోనే రూ.3.40 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో డ్వాక్రా సంఘాలకు ఒక్కొక్క గ్రూప్ కు కేవలం 3 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చే బ్యాంకులు ఇప్పుడు 20 లక్షల రూపాయలు దాకా ఇస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పాలనకు, నేటి పాలనకు ఎంత వ్యత్యాసం ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గతంలో కార్యాలయాలకు మీరు వెళ్లి పింఛన్లు తెచ్చుకునే వాళ్ళు.. ఇప్పుడు వాలంటీర్ల వ్యవస్థతో మీ ఇంటికి వచ్చి పెన్షన్లు ఇస్తున్నారు అన్నారు. సచివాలయ వ్యవస్థతో పాలన సౌలభ్యాన్ని మీ ఇంటి **రూ.2 కోట్లతో హాస్పిటల్ నిర్మాణం** గామలపాడులో రెండు కోట్లతో ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించ తలపెట్టినట్లు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటివరకు దాచేపల్లి మండలంలో ఒక దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాబోతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. విద్యా వైద్య అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 12 కిలోమీటర్ల దూరంలోనే 600 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నారన్నారు. త్వరలోనే ఫస్ట్ ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో సుమారు 376 పిల్ల పట్టాలి ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే సర్పంచ్, ఎంపీటీసీ లకు తెలియజేయాలన్నారు. వాటిని కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు. కృష్ణానది చెంతనే ఉన్న త్రాగటానికి గుక్కటి నీరు లేకుండా తల్లడిల్లుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కృష్ణానది నీటిని మీ ఇంటి ముంగిటికి తీసుకురావడానికి ప్రభుత్వానికి చర్యలు చేపట్టిందన్నారు.రూ.1.40 తాగునీటి పథకం మంజూరు అయిందన్నారు. రానున్న ఆరు మాసాల కాలంలో వాటిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

**కాసు మహేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన గామాలపాడు**

గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి గామాలపాడు లో అపూర్వ స్వాగతం లభించింది. గ్రామంలో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఎంపీటీసీ నాగులు మేరా బి ఆదం సాహెబ్, యార్డు డైరెక్టర్ చాప శేషయ్య, ఎస్సీ నాయకులు సుధీర్, ఆధ్వర్యంలో డీజే తో స్వాగతం పలికారు. స్థానిక స్కూల్ నుండి సభాస్థలి సచివాలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిజిబి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ చైర్మన్ మునగ పున్నారావు జడ్పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ జయశ్రీ, మండల పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, టమాట సుభాని, నేతలు అధికారులు పాల్గొన్నారు.

# అష్ట దిగ్బంధనం 'ధనం' చేసి వైసీపీకి చెక్ పెట్టాలని వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

- **జాగ్రత్తలు వహించపోతే వైసిపికి భారీ నష్టమే**
- **సామాజిక సమీకరణం వారీగా ఇప్పటికే వైసిపి స్ట్రాంగ్**
- **ఎంపీ అభ్యర్థిగా అనిల్ రాకతో బీసీ ఓటింగ్‌కు మరింత బలం**

కృష్ణదేవరాయలు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి ఖార్జునరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి పార్ధసారధి ఒక గ్రూపుగా ఏర్పడి వైసిపికి దూరంగా ఉండాలని భావించినట్లు పుకార్లు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ జంగాకృష్ణమూర్తి ఎమ్మెల్యే పార్ధసారధిని కలవడంతో పుకార్లకు మరింత బలం చేకూరింది. తరువాత జంగా ఆ పుకార్లను ఖండించినప్పటికీ ఆయన చేపడుతోన్న సమావేశాలు, మీటింగులను బట్టి ఆయన రాజకీయ ప్రయాణం మారనున్నట్లుగా కూడా పుకార్లు వ్యాపించాయి. ఇందులో భాగంగా ఈ నెల 8వతేదీన పిడుగురాళ్ళలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.కాగా ఈ నెల 10వ తేదీ వరకు అమావాస్య రోజులు ఉన్న నేపథ్యంలో 11 లేదా 12న ఎంపి టిడిపిలో చేరనున్న క్రమంలో జంగా బాట కూడా అటువైపే ఉంటుందా లేక వైసిపిలోనే కొనసాగుతారా.. అన్న విషయంపై జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తోంది. ఇదిలావుండగా, ఆదివారం గామాలపాడులో జరగాల్సిన ఆసరా చెక్కుల పంపిణీ విషయంలో ప్రొటోకాల్ రగధ చేటు చేసుకుంది. దీంతో ఒక రోజు తరువాత అంటే మంగళవారం సాయంత్రం ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ వేధికగా జరిగింది.వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటి వరకు గ్రామంలో కార్యక్రమాలను ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, సర్పంచ్ జంగా సురేస్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. రానున్న ఆరు మాసాల కాలంలో గామాలపాడు రూపురేఖలే మారుస్తానిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో విజయవంతంగా నిర్వహించారు.ఇదిలావుండగా గ్రామంలో రాజకీయ సమీకఊనాలు కూడా మారే అవకాశం ఉన్నట్లు గామాలపాడులో జరిగిన, జరుగతోన్న పరిణామాలను బట్టి తెలుస్తోంది.

**టిడిపిలో చేర్చేందుకు 5 వేల కుటుంబాలే టార్గెట్:**

ఒక వైపు బలమైన వికెట్లు రాలిపోతోన్న నేపథ్యంలో 5 వేల కుటుంబాలను టిడిపిలో చేర్చేందుకు కొత్తగా వచ్చిన,వచ్చే నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాట్లు సమాచారం అందుతోంది. కుటుంబానికి ముగ్గురు చొప్పున వేసుకున్నా నియోజకవర్గానికి సుమారు 15 వేల ఓట్లను టిడిపి వైపుకు తిప్పేందుకు ప్రయత్నాలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఎంపి లావు టిడిపి చేరి నర్సరావుపేట ఎంపిగా పోటీ చేయనున్న నేపథ్యంలో ఆయనకు ఉనంష్ను పరిచయాల నేపథ్యంలో వారిని తమవైపుకు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎంప కార్యాలయం నుంచి కొందరికి ఫోన్లు చేసి రమ్మంటున్నట్లు సమాచారం అందెలోంది. అదే విధంగా వినుకొండ నియోజకవర్గం మక్కెన మల్లిఖార్జురావు ఎంపి బాటలోనే పయనించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా ఈ నెల 8న జరగబోయే ఆత్మీయ సమావేశానిక రావలసిందిగా ఫోన్లు చేస్తున్నగా తెలుస్తోంది.

**పల్నాడులో సామాజిక సమీకరణంగా వారీగా వైసిపి స్ట్రాంగ్ :**

పల్నాడు జిల్లాలో సామాజిక సమీకరణం వారీగా వైసిపి స్రాంగుగా ఉంది. దీనిని తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూసిన సమయా భావం కారణంగా వారిని తమ వైపుకు తిప్పుకోవడానికి కష్టం అన్న భావన వ్యక్తమవుతోంది. వైసిపికొ సాంప్రద4వఆయ ఓటింగ్‌ను పరిశీలిస్తే ఎస్సఈ సామాజిక వర్గం ఓట్లు సుమారు 80 శాతం, మైనారిటీ ఓటర్లు 55 శాతం, బీసీ ఓటర్లు 55 శాతం రెడ్డి సామాజిక వర్గం ఓట్లు 80 శాతం అనుకూలంగా ఉండవచ్చున్న భావన వ్యక్లం అవుతోంది.

**అనిల్ రాకతో బీసీ ఓటింగ్‌కు మరింత బలం:**

సిటింగ్ ఎంపి లావు కృష్ణదేవరాయలు వైసిపికి రాజీనామా చేసి వెళ్ళిన నేపథ్యంలో వైసిపి అధినేత వ్యూహాత్మకంగా బీసీ సామాజిక వర్గంలోనే బలమైన కులంగా ముద్రపడిన యాదవ సామాజిక వర్గంనుంచి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను రంగంలోకి దించారు. దీంతో నర్సరావుపేట రాజకీయమే మారుతుందన్న భావన వ్యక్తమవుతోంది. 75 ఏళ్ళ కాలంలో నర్సరావుపేట ఎంపి అభ్యర్థిగా బీసీలకు అవకాశం రాలేదు. దీంతో వచ్చిన బీసీ గెలిపించుకోవాలన్న సంకల్పబలం ఎక్కువ అవుతోంది.బీసీ సామాజిక వర్గంలో అధిక ప్రాధాన్యగా ఉన్న యాదవ కులంనుంచి అనిల్ కుమార్ రాకతో బీసీ ఓటింగ్‌కు మరింత బలం చేకూరినట్లుగా వైసిపి భావిస్తోంది.

**జాగ్రత్తలు తీసుకోకపోతే వైసిపి భారీ మూల్యమే చెల్లించాలి:**

గెలుపే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతోన్న ప్రధాన పార్టీలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి. టిడిపి చేస్తున్న వ్యూహాత్మక ఎత్తుగడలో భాగంగా ఆపరేషన్ ఆకర్షతో అనేక మంది టిడిపిలో చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒక వైపు ఎంపి కృష్ణదేవరాయలు, మరో వైపు వినుకొండ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, కొత్తగా పార్టీలో చేరే అనేక మంది బలమైన నేతల కారనంగా వైసిపి బలహీనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. దీంతో ఓటర్ తన మైండ్ సెట్ మార్చుకునే అవకాశం ఉంది. దీంతో ఓటింగ్‌లో కూడా భారీ వ్యత్యాసం కనిపించే అవకాశం ఉంది. వీటిని గమనంలోకి తీసుకోకుండా వైపిపి వ్యవహరిస్తే భారీ మూల్యమే చెల్లించాల్సి వస్తుంది.

# గ్రామ సచివాలయం ఆర్బికేలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని రూరల్ మండలం చీకటీగలపాలెం గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం , వైయస్సార్ రైతు భరోసా కేంద్రం నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన భవనాలను ప్రారంభించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ,.ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన విధానం ను తీసుకొచ్చి, 1 లక్ష 30వేల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ప్రతి సంక్షేమం ను గడప ముందుకు తీసుకొచ్చిన,ఎలాంటి సమస్యలు అయిన మీ గ్రామాలంలోనే పరిష్కార అయ్యే విధంగా చర్యలు తీసుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు ఈ గ్రామ పరిపాలన విధానం తీసుకొచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం లో ఎలాంటి సమస్య లు అయిన మండలం లో ఉన్న మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన అవసరం ఉందని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికీ నవరత్న పథకాలు అందాలని నేరుగా వారి ఖాతాల్లోకే డబ్బులను జమ జేస్తున్నాం అని గర్వంగా చెప్పుకునేలా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారని తెలిపారు.



అలాగే ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం లో పెన్షన్ ను 1000 రూపాయలు ఇస్తే ఈనాడు ఆ పెన్షన్ ను 3000 రూపాయలకు పెంచుకుంటూ వచ్చి, అర్హులైన వారందరికీ ప్రతినెల 1వ తారీఖున తెల్లవారుజామున వాలంటీర్లు ఇంటి వచ్చి మరి పెన్షన్ ఇస్తున్న ఘనత గౌరవ ముఖ్య మంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు. వైయస్ రాజశేఖర రెడ్డి గారు ఆనాడు సుపరిపాలన అందిస్తే, నేడు వారి బిడ్డగా మరో ముందు వేసి ప్రజలకు మరింత చేరువ గా పాలన విధానంలో నూతన ఒరవడిని తీసుకొచ్చింది వైయస్ జగన్మోహన్ రెడ్డి గారని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారం లోకి వస్తే పేదవారు ధనికులు అవతారని పెత్తందారులు అందరూ ఒక్కటౌతున్నారని తెలిపారు. ప్రజలు గమనించాలి అభివృద్ధి కి, సంక్షేమం కు ప్రజా మద్దత్తు తెలపాలని కోరారు.

**ప్రజలకు సంక్షేమ వెల్లువ**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుంటే, అబద్ధపు ప్రచారం తో బురద చల్లే ప్రయత్నం చేస్తుంది పెత్తందారి వ్యవస్థ అని తెలిపారు. అలాగే రానున్న ఎన్నికల్లో పెత్తందారులకి పేద ప్రజలకు యుద్ధం జరుగుతుందని, ఆ యుద్ధం లో ప్రజలు మంచివైపు అడుగులు వేయాలని కోరారు. ఆనాడు జన్మభూమి కమిటీ లాగా మెఖాలు చూసి సంక్షేమం అందించే అవసరం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని గుర్తుచేశారు. పది సంవత్సరాలు ప్రజలు అధికారం ఇస్తే, జివి వారి విలాసాలకు పదవిని వాడుకున్నాడని, ప్రజలకు ఒక్కటంటే ఒక్కటి చెప్పుకోదగిన అభివృద్ధి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. అలాగే రైతులను కూడా వారి మాయపు కంపెనీల ద్వారా మట్టికి రంగు వేసి ఏరువు అని చెప్పి అమ్మి రైతులను మోసం చేసిన నీచ బతుకు ఆంజనేయులు ది అని అన్నారు. నేడు కొత్తగా వారి పార్టీ నాయకుల సమావేశం లో జివి ఆంజనేయులు కార్యకర్త లను ఉద్దేశించి మాట్లాడుతూ, వారి ప్రభుత్వ రాగానే ప్రభుత్వ కార్యాలయాలను పంచిపేడతానని, ప్రజా ధనాన్ని లూటీ చేసేందుకు అనుమతులు కల్పిస్తానని హామీలు ఇస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పాలన వస్తే రౌడీ రాజ్యం గా మార్చి ఊరి మీద పడి దోచుకునేలా వీలుకల్పింస్తామని జివి ఆంజనేయులు అంటున్నారు, ప్రజలు గమనించాలని తెలిపారు..



## టీడీపీ నాయకురాలు నీలం చిన్నమ్మ కుటుంబానికి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పరామర్శ

రెంటచింతల, మేజర్‌న్యూస్

మండలంలోని జెట్టిపాలెం గ్రామ టీడీపీ నేత నీలం మల్లయ్య కుటుంబాన్ని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుర్రి శివారెడ్డి మంగళవారం పరామర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ నీలం చెన్నమ్మ అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో ఆయన జెట్టిపాలెం గ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆమె భర్త వెంకటేశ్వర్లు పరామర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి గ్రామంలో చురుకైన కార్యకర్తగా పనిచేసిన ఆమె మృతి పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి వెంకటేశ్వర్లు కుటుంబం విశేష కృషి చేస్తున్న క్రమంలో విషాదం చోటుచేసుకోవడం బాధాకరమని వెంకటేశ్వర్లు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వారి కుమారులు నీలం మల్లయ్య, నీలం పెద్ద నరసయ్య , చిన్న నరసయ్య, గ్రామ పెద్దలు టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి,బోడపాటి రామకృష్ణ, నల్లబిరుదు నరసింహారావు, శీలం శివ,రాయపురెడ్డి, వెనిగండ్ల అప్పారావు తోట వీర క్షత్రియ సంఘం తరపున సత్రశాల అన్నదాన సత్రం అధ్యక్షులు పప్పూరు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ కనిగిరి విష్ణుమూర్తి ,వైస్ ప్రెసిడెంట్ వేముల కృష్ణ,సెక్రటరీ పూజ సాంబశివరావు, కులపెద్దలు గ్రామ పెద్దలు సంఘ పెద్దలు ఆత్మకు శాంతి చేకూరాలని ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, రెంటచింతల సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య, తదితరులు నివాళులర్పించారు.



# దీపాల దిన్నె పాలెంలో “కన్నా”ఎన్నికల ప్రచారం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెన పల్లి రూరల్ మండలం, దీపాల దిన్నె పాలెం గ్రామంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత “కన్నా” ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి, తెలుగు దేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని ఆయన అభ్యర్థించారు. మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకం ద్వారా తల్లికి వందనం కింద బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి 15000 ఇవ్వనున్నారని తెలిపారు. అంతేకాకుండా ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని... వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి 20,000 ఆర్థిక సహాయం చేస్తామని వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఇంటింటికి ఉచితంగా రక్షిత





తాగునీటి కల్పించనున్నామని, పేదరికం రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై నిప్పులు చెరిగి “ కన్నా.” మాట్లాడుతూ....నా 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఇంతవరకు ఏ ప్రభుత్వంలో ఇసుకను అమ్ముకున్న ముఖ్యమంత్రిని చూడలేదని, ఇసుకను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ పేద ప్రజలకు ఇసుకను అందకుండా చేసిన దుర్మార్గుడు “ జగన్” అని, అలాగే కరెంటు బిల్లులు 9సార్లు పెంచిన ఘనుడిగా చరిత్రలో నిలిచిపోతాడని, బస్ చార్జీలు బాదుడే బాదుడని తెలియజేశారు. మన మందరం కలిసి ఈ బ్రిటిష్ పరిపాలనకు “చెరమగీతం” పాడి తెలుగుదేశం-జనసేన పార్టీ కూటమిని బల పర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి ఇందిరా నరేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాటిబండ్ల పూర్ణచంద్రరావు, మాజీ సర్పంచ్ నీరుకొండ ప్రసాద్ రావు, నాయకులు యెల్లినేడి రామస్వామి, భీమినేని వందనా దేవి, ఆళ్ల సాంబయ్య, దరువూరి నాగేశ్వరరావు, అంబిక, శివ కోటా చారి, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, దాసు, అజయ్, బొక్క సంగీతరావు, కాంతారావు, నాగరాజు, దూద్ కే, గ్రామ తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజుపాలెం కేజీబీవీ విద్యాలయంకు గ్రీజర్ బహుకరణ

రాజుపాలెం, మేజర్‌న్యూస్

రాజుపాలెం కేజీబీవీ విద్యాలయం లో సత్తెనపల్లికి చెందిన ఎస్.ఎం సుభాని (హిందీ పండిట్)తన మిత్రమండలి షేక్ జానీ భాష సమీరా ఎలక్ట్రానిక్స్ అధినేత, పెద్దింటి వెంకట కోటేశ్వర రావు టీచర్, పులిపాటి శ్రీధర్ రాజా ఆటోమొబైల్స్ సత్తెనపల్లి వారి సహాయ సహకారంతో గ్రీజర్ను బహుకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జీసీడీ డి. రేవతి మాట్లాడుతూ... సుభాని రాజుపాలెం కేజీబీవీ స్కూల్ కు గ్రీజర్ డొనేట్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా అనేక కేజీబీవీలకు అవసరమైన మేరకు భౌతిక వనరులను సుభాని సమకూరుస్తున్నారని ఇది చాలా అభినందనీయమని చెప్పారు. ముప్పాళ్ళ, సత్తెన పల్లి, రాజుపాలెం కేజీబీవీలకు ఇన్వర్టర్లు, క్రోసూరు కేజీబీవీకు స్పోర్ట్ డ్రస్సులు, నకరికల్ కేజీబీవీకు కుర్చీలు ఈ విధంగా విద్యాలయాలకు బహుకరిస్తూ విద్యాలయ అభివృద్ధికి విద్యార్థినుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు అభినందిస్తున్నాన్నారు. విద్యాలయ ప్రిన్సిపల్ డి జ్యోతిర్మయి మాట్లాడుతూ... సుభాని మా విద్యాలయానికి గ్రీజర్ అందజేయటం చాలా ఉపయోగకరమైన అంశమని, భవిష్యత్తులో కూడా మా విద్యాలయాలకు ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తూ మావిద్యార్థుల భవిష్యత్తుకు పూల బాటలు వేయటలో సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజువాణి, అర్చన, సుశీల, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా కె కోటేశ్వర రావు రిటైర్డ్ ఎంఈఓ పాల్గొన్నారు.



## పాముకాటుతో వలస కూలి మృతి

మాచర్ల, మేజర్‌న్యూస్

వెల్దుర్తి మండలం మొరసపెంట గ్రామంలో బుధవారం మిర్చి పొలంలో పనిచేస్తున్న వలస కూలీ మహిళ కందుల మరియమ్మ 45 ను పాము కాటు వేయడంతో మృతి చెందింది. మరియమ్మది తెలంగాణ ప్రాంతంలోని చెన్నంపేట మండలం కంబాలపల్లి గ్రామం. నల్గొండ జిల్లాలోనిది. ఆ



ప్రాంతం నుండి ప్రతి ఏడాది పెద్ద సంఖ్యలో వలస కూలీలు ఆంధ్ర ప్రాంతంలోనీ వెల్దుర్తి మండలం చుట్టుపక్కల ప్రాంతాలలో మిర్చి కోతలకు వస్తుంటారు. కంబాలపల్లి నుండి 25 మంది దళిత కుటుంబాలకు చెందిన వారు మరుసపెంట మిర్చి కోతలకు 20 రోజుల క్రితం వచ్చారు బుధవారం పొలంలో మిరపకాయలు కోస్తుండగా ఈ సంఘటన జరిగింది. పాము కరిచింది అంటూ పడిపోయిన మరియమ్మను అక్కడ నుండి మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే లోపే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల నుంచి వస్తున్న అపూర్వ ఆదరణే

# టీడీపీ జనసేన కూటమి విజయానికి సంకేతం

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

జనసేన పార్టీ పట్ల ప్రజలు చూపుతున్న ఆపూర్వ ఆదరణే రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన కూటమి విజయానికి సంకేతమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. నియోజకవర్గంలోని యడ్లపాడు మండలం పుట్టకోటలో గ్రామ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పెంటేల బాలాజీ మాట్లాడుతూ అధికార వైఎస్సార్ సీపీని ప్రజలు ఎప్పుడెప్పుడు సాగనంపాలా అని ఎదురు చూస్తున్నారని, ఈ క్షణంలో ఎన్నికలు వచ్చినా అంతిమ విజయం టీడీపీ, జనసేనా కూటమిదేనని తెలిపారు. రాష్ట్రంలోనూ, చిలకలూరిపేట నియో జకవర్గంలోనూ రోడ్ల దుస్థితి దారణంగా ఉందని మండిపడ్డారు. ఉదాహరణకు బోయపాలెం నుంచి పుట్టకోట గ్రామా నికి చేరుకోవడానికి గుంతల రోడ్లతో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి విడదల రజిని ఎన్నికలకు ముందు ప్రజల ముందుకు వచ్చారని, ఎన్నికల అనంతరం ప్రజలను పూర్తిగా వదిలివేశారన్నారు. గెలిచిన వెంటనే విడదల రజిని గుంటూరుకు మకాం మార్చి పాలనను గాలికి వదిలివేశారని, ప్రస్తుతం చిలకలూరిపేట ఎమ్మెల్యే ఎవరో తెలియని దుస్థితి నెలకొందని విమర్శించారు. ఎన్నికలకు ఆరునెలల ముందే టికెట్ అమ్ముకొని గుంటూరుకు పారిపోయారని ఎద్దేవా చేశారు.

**వైసీపీ విముక్త రాష్ట్రం లక్ష్యంగా పనిచేయాలి**
యడ్లపాడు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ సభలో
పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ



**వైసీపీ విముక్త రాష్ట్రం లక్ష్యంగా పనిచేయాలి**

వైసీపీ విముక్త రాష్ట్రం లక్ష్యంగా ప్రతి జన సైనికుడు రానున్న రెండు నెలలూ కష్టపడాలని పెంటేల బాలాజీ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ మొదటి నుంచి రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం నిలబడిందన్న విషయం ప్రజలు గుర్తించారు కాబట్టే వారి నుంచి ఊహించని స్పందన వస్తుందని వివరించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజల్లోకి వెళ్ళి పనిచేయాలని, వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ సందర్భంగా మొట్టమొదటి సారిగా గ్రామంలో పార్టీ ఆవిర్భావానికి సహకరించి, పార్టీ బలోపేతానికి కృషి చేసిన గ్రామానికి తిరుపయ్యకు ఆవిష్కరించిన జెండాను అంకితమిచ్చి, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు -మండల ప్రధాన కార్యదర్శి పాపాన హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులు రాష్ట్ర కార్యదర్శి నాయుబ్ కమల్, సెంట్రల్ ఆంధ్ర ఎలక్షన్ కమిటీ కో కన్వీనర్ పెంటేల బాలాజి ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ ,రాష్ట్ర అధికార ప్రతినిధులు రాయపాటి అరుణ, ఆళ్ళ హరి, రాష్ట్ర వీర మహిళా విభాగం పాకనాటి రమాదేవి, గుంటూరు జిల్లా ప్రోగ్రాం కమిటీమెంబెర్ ఎల్‌బి నాయుడు, గుంటూరు నాయకులు జ్యోతి, వీర మహిళా నాయకురాలు అమరేశ్వరి, సుమలత, ప్రసన్న, కోటేశ్వరమ్మ, నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చయ్య, యడ్లపాడు మండల అధ్యక్షులు గల్లా వెంకట్రావు, ఉపాధ్యక్షులు మల్లాకోటేశ్వరరావు, చిలకలూరిపేట మండల అధ్యక్షులు భాషా, ఉపాధ్యక్షులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బొందలపాటి సుబ్బారావు, పెద్ద సంఖ్యలో వీరమహిళలు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో జాతీయ రహదారి భద్రత అవగాహన సదస్సు



పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్

పిడుగురాళ్ల-కొండమోడులో కెయన్‌ఆర్ విద్యాసంస్థలు పిఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. శివనాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా అవగ హన సదస్సులో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు భద్రత సూచికలను తప్పనిసరిగా పాటించాలని అలాగే హెల్మెట్ ధరించవలెనని,యువకులు లైసెన్సులు ఉన్నవారు మాత్రమే బైకులు హెల్మెట్ ధరించా లన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు 22మంది వాహన ప్రమాదాలకు గురి అవుతున్నారని వాటిని నిరోధించుటకు ప్రతీ ఒక్కరూ భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ కోనేటి నరసింహారావు విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సులో తెలిపిన విషయాలను యువత కచ్చితంగా పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాడిశ మస్తాన్‌రావు, ఉపాధ్యాయలు ఎస్ నరసింహారావు, చిన్నబోయిన శ్రీనివాస రావు, దీపంగి సురేష్, వంగివరపు రాజా,డి నాగమల్లేశ్వరి, ఎం సోమశేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమృత మూర్తులు అమ్మానాన్నలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:

మాచర్ల పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘణంగా తల్లితండ్రుల బ్లెస్సింగ్స్ డే వేడుకలు నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లితండ్రుల దీవెనలు కార్యక్రమానికి పాఠశాల తల్లితండ్రులు పాల్గొని తమ చిన్నరూలచే పాదాభివందనం, అనంతరం చిన్నారులకు వారి దీవెనలు ఆశీర్వాదాలు అందచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, యాజమాన్యం శ్రీధర్ గుప్తా, సదాశివరాజు, హరీష్ చంద్ర, సూపర్ వైజర్స్ గౌరీ, నాగజ్యోతి, బాజీ, శ్రీలక్ష్మి రెడ్డి, అంజి నాయక్, లు మాట్లాడుతూ అమృతాన్ని పంచేది అమ్మ, అనురాగాన్ని అందించేది నాన్న, బాల్యంలో చందమామ రావే అంటూ ఆకాశమే హద్దుగా అమ్మ చేసే ఉపదేశం, నాన్న గుండెలపై ఆడుకున్న క్షణాలు మనిషి జీవితంలో చెరగని జ్ఞాపకాలు అని, కన్నవారిని గౌరవించేందుకు మదర్స్ డే, ఫాదర్స్ డే ఉన్నాయి. కానీ మన సనాతన హైందవ ధర్మం ప్రకారం తల్లితండ్రులను వేరువేరుగా గౌరవించడం ఇష్టములేక ఈ రెండింటినీ కలిపి చేసుకునే పండుగ పేరెంట్స్ బ్లెస్సింగ్స్‌డే అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం వారికి తల్లితండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

మాచర్ల మేజర్‌న్యూస్:

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్ జరుగనున్నట్టు స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు అదనపు జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి ఎన్. శారద తెలిపారు. మంగళవారం జడ్జి శారద మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదికపై రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులను సులువు తరంగా పరిష్కరించుకోవచ్చున్నారు. రాజీకి ముందుకొచ్చిన కక్షిదారులు ముందుగానే మండల న్యాయ సేవా కమిటీ సభ్యులకు లేదా సమీప పోలీస్ స్టేషన్లలో తమ కేసు వివరాలను తెలియజేయాల్సి ఉందన్నారు. కక్షి దారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాది షేక్ గౌస్‌బాషా, కె రంగారావు, మండల న్యాయసేవా కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు.

## రహదారి భద్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి: డీఎస్పీ



గురజాల, మేజర్‌న్యూస్ :

విద్యార్థులందరూ రహదారి భద్రతపై అవగాహన పెంచుకొని, రహదారి భద్రతలను పాటించాలని గురజాల డిఎస్పి పల్లపురాజు విద్యార్థులకు సూచించారు. 35వ జాతీయరహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా పట్టణంలోనీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ స్కూల్ బస్సులు డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ రోడ్డు భద్రత గురించి అవగాహన పెంచుకొని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎంవిఐ శేషురెడ్డి, పట్టణ సీఐ టి. బాలకృష్ణ, ఎస్సైలు అశోక్ బాబు, అనంతకృష్ణ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డిబేటింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల విద్యార్థులు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో సినీఫక్కిలో చోరీ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

సత్తెనపల్లిలో సినీ ఫక్కిలో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే.. ముప్పాళ్ళ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రావు సత్తెనపల్లిలోని ఓ బ్యాంకు నుంచి రూ. 4.90 లక్షల నగదును డ్రా చేసుకుని బైక్ పై ఇంటికి బయలుదేరారు.

పట్టణ చెక్ పోస్ట్ సమీపంలో నీళ్లు తాగేందుకు బైక్ ఆపగా, అప్పటికే డబ్బును గమనించిన ఇద్దరు ఆగంతకులు బైక్ ముందు కవర్లో ఉన్న నగదుతో పరారయ్యారు. దీంతో బాధితుడు పట్టణ పోలీసులను ఆశ్రయించారు.

## వినతిపత్రం అందజేసిన ఆశ వర్కర్లు

పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

ఈనెల 8వ తేదీ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ డాక్టర్ ప్రభావతికి అదేవిధంగా కరాలపాడు పీహెచ్సీ డాక్టర్ నాగిరెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ కరోనా మహమారి విలయ తాండనం చేస్తుంటే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించిన ఆశ వర్కర్లని ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు. కరోనా సమయంలో చనిపోయిన



వారికి 50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని ఒక్క పైసా కూడా ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశావర్కర్ల ఉసురు పోసుకున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని దశల వారీగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, అర్హతను బట్టి ఏఎన్ఎం ప్రమోషన్ కల్పించాలని, క్యాజువల్, మెడికల్ సెలవులు,పండగ సెలవులు అమలు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 8వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శైలజ, వెంకటలక్ష్మి, బాజీబీ, రాజేశ్వరి, పద్మ, రాజ్యలక్ష్మి, హఫీజ, సైదమ్మ, చంద్ర, సిఐటియు మండల అధ్యక్షులు సంపతి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

## షర్మిలపై వ్యక్తిగత విమర్శలు దుర్మార్గం

### - రామచంద్రారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

గత కొన్ని రోజులుగా రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పై వైసీపీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలు దుర్మార్గం అని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. షర్మిల పై అధికార పార్టీ వారి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పట్టణంలోని రామటాకీస్ లైన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల చేస్తున్న నిర్మాణాత్మకమైన, సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న అభివృద్ధి పైన చేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వైసీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం వారి చేతకాని తనంను తెలియజేస్తుందని, అధికార పార్టీ వారి కవ్వింపు చర్యలకు రెచ్చగొట్టే వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోవడం జరగదని, సమస్యలు పైన రాష్ట్ర అభివృద్ధి పైన విమర్శలు చేయడం, ప్రశ్నించడం లో ఏమాత్రం తగ్గేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు జీవీ సత్యనారాయణ, వంగపాటి నాగరాజు,కొమ్ము కోటేశ్వరరావు, రాగిడి ప్రతాప్ బాబు, షేక్ బాబు, షేక్ షకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గురజాల తాహసిల్దార్ గా అశోక్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

గురజాల, మేజర్‌న్యూస్



గురజాల నూతన తాహసిల్దార్ గా చింతల పూడి అశోక్ కుమార్ రెడ్డి మంగళవారం ఆయన కార్యాలయలో బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా పొదిలి నుండి బదిలీలలో భాగంగా గురజాలకు వచ్చారు.

## ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు ఈనెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజుపాలెం మండలం లోని గణపవరం, ముప్పాళ్ళ మండలం లోని మాదల, ఇరుకుపాలెం, సత్తెనపల్లి మండలం లోని కొమెరపూడి అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. 21-35 మధ్య వయసు గలవారు, స్థానికులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలియజేశారు. కావున అర్హులైన వారు ఈనెల 15వ తేదీలోగా తమ దరఖాస్తులను సత్తెనపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు.

## కొనసాగుతున్న ఉచిత అన్నదానం



గురజాల, మేజర్‌న్యూస్

గురజాల శ్రీ పాత పాట అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు వృద్ధులకు అనాధలకు యాచకులకు స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఫౌండేషన్ యొక్క సేవా కార్యక్రమాలకు అభినందిస్తూ తెనాలి వాస్తవ్యులు ఎం కృష్ణమూర్తి మంగళవారం అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల పట్టణ వైసిపి అధ్యక్షులు అన్నారావు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం ఉపాధ్యక్షులు బండి రవి, 20వ వార్డు కౌన్సిలర్, కుక్క మూడి అనిల్, షేక్ అజీజ్, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్



ముప్పాళ్ల మండలం, ఇరుకుపాలెం గ్రామం లో మంగళవారం రాత్రి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "కన్నా" గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నామని, సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి 20,000 ఆర్థిక సహాయం చేస్తామని లక్ష్మీనారాయణ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై "కన్నా" నిప్పులు చెరిగారు. ఈ సైకో జగన్ కు ఉత్తరాంధ్రను ఎలాంటి అభివృద్ధి లేకుండా చేశాడు అని, జనం తిరుగుబాటు తుఫానులో వైసీపీ కొట్టుకుపోతుంది అని, ఇంతవరకు ఏ ప్రభుత్వంలో ఇసుకను అమ్ముకున్న ముఖ్యమంత్రిని చూడలేదని, ఇసుకను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ పేద ప్రజలకు ఇసుకను అందకుండా చేసిన దుర్మార్గుడని ఆక్రోశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దరువూరి సుజాత శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తుల వెంకట్రామయ్య, యూనిట్ ఇంచార్జ బొప్పూడి లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ బొప్పూడి హనుమంతరావు, మండల జనరల్ సెక్రెటరీ దుమాల ప్రకాష్, గ్రామ టిడిపి సెక్రెటరీ మోపర్తి సంగీతరావు, ఈదర కోటేశ్వరరావు, దరువూరి సాంబశివరావు, పోలవరపు లక్ష్మీనారా యణ, వేంపాటి సీతయ్య, యెల్లినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరావు, ఆళ్ల అమరేశ్వర రావు, పల్లపాటి పెద్దిరాజు, ఆళ్ళ సాంబయ్య, దరువూరి నాగేశ్వరరావు, వెంకట కోటయ్య, గుంటూరు ఆశీర్వాదం, గన్నమనేని శ్రీనివాసరావు, శనగ పూల నరసింహారావు, రావిపాటి నానయ్య, ఎల్లినేడి లక్ష్మీ తులసి, గొర్రెపాటి సుశీల, సంగేపు సీత, ఆండాలు, మల్లేశ్వరి, నాగరాజు, జనసేన పార్టీ నాయకులు రాడ్ల శ్రీను,సిరిగిరి మణికంఠ, భవన్ నారాయణ, వెంకటస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ పై సమీక్షా



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

పీఎం జన్మన్ కార్యక్రమంకు సంబంధించి 11 ఇంటర్వెన్షన్ను మంగళవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జిల్లా నోడల్ ఆఫీసర్ ధనుంజయ ఆధ్వర్యాన బొల్లాపల్లి, దుర్గి, మాచర్ల, వెల్దుర్తి, కారం పూడి, రెంటచింతల మండలాలకు సంబంధించిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధనుంజయ మాట్లాడుతూ కార్యక్రమం వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కార్యాలయం, శ్రీశైలం ఐటీడీఏ కార్యాలయంకు అందించాలన్నారు. సమస్యలేవైనా ఎదురైతే కలిసికట్టుగా పరిష్కరించుకోవాలన్నారు. కార్య క్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో గురజాల డీఎల్డీవో గబ్రునాయక్, వినుకొండ డీఎల్డీవో వెంకట్రరెడ్డి, ఏపిజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## అక్రమ మద్యం పట్టివేత

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్



మాచర్ల సెబ్ అధికారులు మంగళవారం పట్టణం ని శ్రీనివాస్ మహల్ సమీపంలో దాడులు జరిపారు. దొడ్డిచింతల యలమంద అనే వ్యక్తి 10 బాటిళ్ల అక్రమ మద్యం కలిగి ఉండడంతో అతన్ని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

## మృతుని కుటుంబానికి కౌన్సిలర్ లింగమూర్తి ఆర్థిక సాయం



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని 11వ వార్డు రైలు పేట లో రాయవరపు బాల కోటేశ్వరరావు అకాల మృతికి సంతాపంగా 32 వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి వారి కుటుంబానికి మట్టి ఖర్చులకు సహాయం చేయడం జరిగినది. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సౌదాగర్ జానీ భాష . దావులూరి మునయ్య . తెలుగు యువత నాయకులు పాల్గొనడం జరిగినది .

## ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్: సీఐ శరత్ బాబు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మంగళవారం మాచర్ల పట్టణంలోని చిన్న కాన్వెంట్ దగ్గర ద్విచక్ర వాహనాలను పట్టణ సీఐ శరత్ బాబు తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. బండి రికార్డు లేని వాహనాదారులకు జరిమానా విధించి, వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. ఈ సందర్భంగా సిఐ శరత్ బాబు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా బండి రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే బొల్లా పై మాజీ ఎమ్మెల్యే మక్కెన విమర్శ



వినుకొండ, మేజర్‌న్యూస్

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనపై ఎన్ ఎస్ పి కాలనీ విషయంలో తనపై ఆరోపణలు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తెలిపారు.స్థానిక మాజీ ఎమ్మెల్యే మక్కెన కార్యాలయంలో మాట్లాడుతూ గతంలో తనకు మావోయిస్టుల నుండి ప్రాణాపాయం వున్నందున పోలీసులు సూచన మేరకు ఎన్ ఎస్ పి కాలనీలో స్థలం కేటాయించారని, దానికి నెల నెలా అద్దె భత్యం చెల్లించామాని తెలిపారు.తనపై ఆరోపణలు చేసేముందు బొల్లా బ్రహ్మనాయుడు ఎన్ని పార్టీలు మారరో ఆలోచించుకోవాలని హితవుపలికారు.

గతంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును అధికారంలోకి తేవడానికి నేను ఏమి కృషిచేయాలేదని తన ఒక్క ఓటు మాత్రమే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కు ఓటు వేశానాని తెలిపారు.తన హయాంలో జరిగిన అభివృద్ధి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసునని, అది అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోందని తెలిపారు.తన నాన్న మక్కెన చిన రామయ్యకు 30 ఎకరాల పొలం గతంలోనే వుందని తెలిపారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు అందరూ కొంతవ రకు మాత్రమే పని చేశారని,ఇంకా వినుకొండ నియోజకవర్గంలో చేయాల్సిన పనులు చాలా వున్నాయని తెలిపారు. తన జీవితం తెరిచిన పుస్తక ంలా వుందని, ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజలు ఆశీర్వాదం వుంటేనే రానున్న ఎన్నికల్లో గెలుస్తారని తెలిపారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు వినుకొండ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతమేరకు అమలు పరిచారో తెలపా లని సూచించారు.గత ఎన్నికల్లో పోటీచేసిన సుధా భర్త లతీష్ రెడ్డి ని, రైతు నరేంద్ర ను అవమా నించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.రాజకీయాల్లో ఎమ్మెల్యేగా పనిచేసేవారు హుందాగా వ్యవహరించాలని ఆత్మస్తుతిగా వుండకూడదని సూచించారు.

# ఆర్థిక సంఘం నిధుల మళ్లింపుపై సర్పంచులు అసెంబ్లీ ముట్టడి

**పల్నాడు జిల్లాలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.27,89,43,252కోట్ల విడుదల వాటిని కరెంటు బిల్లులకు జమ**

నరసరావుపేట మేజర్ న్యూస్

14,15 ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్ళించిందని సర్పంచులు మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం జరగకుండా ఉండేందుకు ముందుగానే పోలీసులు అన్ని జిల్లాల్లో నోటీసులు జారీ చేశారు. అయినా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. దాంతో ఉద్రిక్త ఒక వాతావరణం నెలకొంది. సంఘం ఆర్థిక సంఘం నిధులు ఇతర అవసరాలకు మళ్ళించారని సర్పంచులు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దాంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 25, 26వ తేదీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పర్యటించారు. సేకరించిన నివేదిక ప్రకారం ఆర్థిక సంఘం నిధులు మళ్లించారని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల సంక్షేమ పథకాలకు నిధులు బదలాయిస్తున్న కారణంగా పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమౌతుంది. దీనికి తోడు గత ఏడాది మే 12న రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 20 ప్రకారం కేంద్ర ప్రభుత్వ నిధులైన 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న కరెంటు బిల్లులకు కట్టాల్సి వస్తుందని పంచాయతీ రాజ్ జిల్లా అధికారి తెలిపారు. దాంతో పంచాయితీ సర్పంచులు అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారు. అయితే సర్పంచులు ఈ నిధులతో పంచాయితీల్లో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని తీర్మానాలు చేసుకున్నప్పటికి పంచాయతీ శాఖ ఉన్నతాధికారులు మాత్రం పెండింగ్ కరెంట్ బిల్లులకు జమ చేయించారు.

**–జీవో 20 ఏం చెప్తుంది**

15 ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి జీవో నెంబర్ 20 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులలో ముందుగా 15శాతం జిల్లా పరిషత్తుకు, మరో 15శాతం మండల పరిషత్ కు కేటాయించాల్సి ఉంది. అంటే మొత్తం నిధుల్లో 70 శాతం మాత్రమే పంచాయతీశాఖ కు చెందుతాయి. ఇందులో మళ్లీ 50 శాతం నిధులను శానిటేషన్ ఉద్యోగుల జీతాలు కి, పెండింగ్ కరెంట్ బిల్లులు కట్టటానికి తప్పనిసరిగా వినియోగించాల్సి ఉంది. జీవో లో ఉన్న ఈ ఆంక్షలు కారణంగా సర్పంచులు 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి వర్కులకు వినియోగించలేక పోతున్నారు.

**–నిధుల విడుదల**

రాష్ట్రానికి 2021- 22 ఆర్థిక సంవత్సరానికి 15 ఆర్థిక సంఘం నిధులు రూ.948.34 కోట్ల కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో పలనాడు జిల్లాకి రూ.27,89,43,252 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. పల్నాడు జిల్లాలో ఉన్న 519 పంచాయతీలకు ఈ నిధులు విడుదలయ్యాయి. పంచాయతీల్లో శానిటేషన్ అవసరాల కోసం విడుదల చేసే 14,15 ఆర్థికసంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించిందని కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టింది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం తీసుకువచ్చిన జీవో నెంబర్ 20 ప్రకారమే ఆర్థిక సంఘం నిధులను వినియోగించామని ఆశాఖ అధికారులు చెబుతున్నారు. పంచాయితీలను నిర్వీర్యం చేసే విధంగా జీవో నెంబర్ 20 ఉందని పంచాయతీ సర్పంచులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# నిత్యావసరాల కల్తీపై కలెక్టరుకు వినతి





పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్

జిల్లా కలెక్టర్‌ను కలిసిన నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ టు సిటిజన్ కన్స్యూమర్ ఇంప్లిమెంట్ సొసైటీ. ఫిబ్రవరి 6వ తారీఖున పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని మర్యాదపూర్వకంగా కలిసి 20మంది సభ్యులతో కలెక్టర్ శివశంకర్ కి బోకే ఇచ్చి దుశ్శాలవతో సత్కరించిటం జరిగింది.అలాగే జాయింట్ కలెక్టర్ జెసి శ్యాం ప్రసాద్ ని కలిసిన నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ టు సిటిజన్ కన్స్యూమర్ ఇంప్లిమెంట్ సొసైటీ యొక్క ఐడి కార్డులను జెసి చేతుల మీదుగా అందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ టు సిటిజన్స్ కన్స్యూమర్ ఇంప్లిమెంట్ సొసైటీ వైస్ చైర్మన్ ఏ రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ వస్తువులు,సరుకులు అక్రమంగా విక్రయించే దుకాణాలు మీద చర్యలు తీసుకోవాలని,మెడికల్ షాపులలో జరిగే నకిలీ మందుల గురించి,జనరిక్ మందులు విషయం లో కూడా జరిగే అవకతవకలు గురించి తెలియజేయడం జరిగింది.రైస్ బ్యాగుల విషయంలో ఒకొక్క బ్యాగ్ 26 కేజీ ఉండాలని తెలిపారు.

అలాగే కొన్ని షాపుల్లో అవకతవకలు జరిగితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వైస్ చైర్మన్ రాంబాబు,సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి కిషోర్,వి వేల్పుల మహేష్,టి సురేంద్ర బాబు, సిహెచ్ రాంబాబు, కే.నాగమల్లేశ్వరరావు, యం నాగేశ్వరరావు,కె. రవి,వేల్పుల లింకన్,రవి పాల్గొన్నారు.

## ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాలలో రక్తదానం



నరసరావుపేట మేజర్ న్యూస్

స్థానిక కేసనపల్లిలో గల ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాలలో రోటరీ క్లబ్ చిలకలూరిపేట మరియు ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం జరిగింది అని కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానం అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల చెడు రక్తం పోయి మంచి రక్తం తయారు అవుతుందని తెలియజేశారు. రక్తదానం వల్ల ఆరోగ్యం మరింత మెరుగ్గా తయారవుతుంది. రక్తదానం చేసిన వ్యక్తి కొద్దికాలంలోనే కొత్త రక్తకణాల పెరుగుదలతో ఉత్సహంగా మరింత ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేశారు.రక్తదానం చేస్తే కొత్త రక్తకణాలు ఏర్పడతాయి. అనారోగ్య కణాలు తొలగిపోతాయి.క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె మరియు కాలేయ ఆరోగ్యం బలపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య, కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రసాద రావు , కృష్ణవేణి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రామారావు మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వారు ఎం ఆర్ శేషగిరిరావు చేసిన సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్, చిలకలూరిపేట అధ్యక్షులు కాపు వెంకట్రావు , పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ టి యశ్వంత్ రెడ్డి , కార్యదర్శి ఆళ్ళ వేమన రెడ్డి పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి పర్యటనకు సహకరించండి: డిఎస్పికి వినతి



నరసరావుపేట మేజర్‌న్యూస్

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మనస్థాపనతో మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శించనున్నారు.ఈ పర్యటనకు అనుమతి కోరుతూ నరసరావుపేట డిఎస్పి మహేష్ కు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు వినతి పత్రం అందజేశారు. నారా భువనేశ్వరి పర్యటన వివరాలు తెలుపుతూ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు పులుకురి జగయ్య, రొంపిచర్ల మండల ప్రధాన కార్యదర్శి పల్లెల నాగిరెడ్డి,కొలికొండ కొండలు తదితరులు ఉన్నారు.

# వై.యస్.ఆర్. ఆసరా 4వ విడత సంబరాలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

గుంటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి, సాధికారితే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా తో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం తుళ్ళూరు లోని మేరిమాత హైస్కూల్ అవరణలో జరిగిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, మాజీ హెూం మంత్రి, ప్రత్తిపాడు శాసనసభ్యులు మేకతోటి సుచరిత తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డ్వాక్ర మహిళా సంఘాలకు 11-04-2019 వరకు బ్యాంకులలో ఉన్న రుణాలను నాలుగు విడతల్లో పూర్తిగా చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన మేరకు వైఎస్సార్ ఆసరా పథకం కు శ్రీకారం చట్టడం జరిగిందన్నారు. బ్యాంకు రుణాల వలన డ్వాక్ర సంఘాల మహిళలు ఇబ్బంది పడకూడదని వైఎస్సార్ అసరా పథకం ద్వారా 2019 లో మొదటి విడత జమను ప్రారంభించి ఇప్పటి వరకు మూడు విడతల నగదును జమ చేయటం జరిగిందని, 2024 జనవరిలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నగదు జమను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించటం జరిగిందన్నారు. మహిళలు స్థిర ఆదాయం తో ఆర్థిక అభివృద్ధి సాధించాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను క్యాలెండర్ ను ప్రకటించి అమలు చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఒక్క వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 2,86,000 మంది మహిళలకు రూ.987 కోట్లు అందించటం జరిగిందన్నారు.

తుళ్లూరు మండలానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రూ. 40.64 కోట్లు లబ్ధి చేకూరందని, ఇతర సంక్షేమ పథకాలు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి, చేయుత తదితర పథకాలు ద్వారా రూ. 290.55 కోట్లు ఆర్థిక లబ్ధి అందించటం జరిగిందన్నారు. పేదలందరికీ ఇళ్ళ పథకం ఇంటి స్థలాలు, టిడ్కోఇళ్ళను సైతం మహిళ పేరుతోనే ఇవ్వటం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో వారు నచ్చిన వ్యాపారం చేసుకునేలా బహుళజాతి సంస్థల కంపెనీల ద్వారా సహకారం అందిస్తున్నారన్నారు. మహిళలకు ఇచ్చిన ప్రతి రూపాయి దుర్వినియోగం కాకుండా కుటుంబ అభివృద్ధికే ఖర్చు చేస్తారని, ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు మేకతోటి సుచరిత మాట్లాడుతూ పాదయాత్రలో డ్వాక్ర సంఘాల రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ అసరా పథకం ద్వారా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తూ నాలుగో విడత ఆర్థిక సహాయంను జమ చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని మహిళలకే అందించటం జరుగు తుందన్నారు. వివక్షత లేకుండా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకే జమ చేసే వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు.

## రజకులకు అండగా తెలుగుదేశంపార్టీ

యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో మొదటి నుండి రజకులకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతి నేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు నియోజకవర్గంలోని రజక సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రజకుల అభివృద్ధిని కాంక్షించిన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని, గురజాల నియోజక వర్గంలో రజకుల అభివృద్ధి కోసం ప్రభుత్వంతోపాటు తన సొంత డబ్బుతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించామ న్నారు. నియోజకవర్గంలో మొదటి నుండి రజకులు తెలుగుదేశం పార్టీకి వెన్నంటే ఉన్నారన్నారు. తనకు అండగా నిలిచిన రజకుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జరగబోయే ఎన్నికలలో తాను ఏడవసారి పోటీపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈసారి ఎన్నికలలో నియోజకవర్గంలోని రజకులు అందరూ తనకు మద్దతు ఇవ్వాలని, ఎన్నికల్లో గెలిపించాలని ఆయన వారిని కోరారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో రజ కులు సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురవుతున్నారు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రజకుల అభివృద్ధికి పలు ప్రత్యేక పథకాలను రూపొందించి వారి అభివృద్ధికి కృషి చేశారని, అయితే ప్రస్తుత ప్రభుత్వం రజకులను నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రజకుల అభివృద్ధికి కృషిచేసిన పార్టీకే తమ మద్దతు ఉంటుందనీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ రజక సంఘం నాయకులు తెలుగు మహిళ అధ్యక్షురాలు పాదర్తి రాజేశ్వరి ,మక్కేన రాజు బిసి ఆర్గనైజర్, పెద్దవరపు. వెంకటేశ్వర్లు టీడీపీ రజక సాధికార కమిటీ కన్వీనర్, అక్కినపల్లి బాలయ్య, మాక్కేన శ్రీను తో పాటు నియోజకవర్గం లోని 4 మండలాలకు చెందిన పలువురు మండల, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు

కట్టుబడివారిపాలెంకు చెందిన మాజీ సర్పంచులు, నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలసి వైయస్సార్‌సీపీలో చేరిక

పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన నియోజకవర్గ వైయస్సార్‌సీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు

టీడీపీతో సామాన్య ప్రజలకు న్యాయం జరిగే పరిస్థితి లేకనే వైయస్సార్సీపీలో చేరిక

టీడీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా వ్యవహరించిన నేతల చేరికతో పేట వైయస్సార్‌సీపీలో నూతన ఉత్సాహం

చిలకలూరిపేట నియోజకవర్గంలో మల్లెల రాజేష్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించిన నాయకులు, కార్యకర్తలు

మల్లెల రాజేష్‌తోనే కుల, మతాలకు అతీతంగా అందరికీ సమన్యాయం

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ ఉనికి కోల్పోతోంది. ఆ పార్టీ నేతలు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకా లకు ఆకర్షితులై వైయస్ఆర్ కాంగ్రెస్ గూటికి చేరు తున్నారు. మల్లెల రాజేష్‌నాయకత్వంలో చిలకలూరి పేటలో రోజు రోజుకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరుగుతోంది అన్నారు. మండలంలోని కట్టు బడివారిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు, నాయకులు, టీడీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీల కంగా పనిచేస్తున్న నాయకులు మంగళవారం వైయస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సమక్షంలో టీడీపీని వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో తెలుగుదేశం దిగజారి పోతోంది. పార్టీలో చేరినవారిలో మాజీ సర్పంచ్‌లు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, కుంచపు వీర రాఘవులు, ముత్యాల వెంకయ్య, తిమ్మిశెట్టి సాంబశివరావు, నాయకులు చేమకూరి ఉమామహేశ్వరరావు, కటారి సుబ్బయ్య, కటారి నాగబాబు, తిమ్మిశెట్టి శివరామకృష్ణ, తిమ్మిశెట్టి శ్రీనివాసరావు, తిమ్మిశెట్టి వీరాంజనేయులు, ఉప్పు



శ్రీనివాసరావు, ఉప్పు చంద్రారావు, నాగిశెట్టి సీతయ్య, గోరంట్ల కోటయ్య, తన్నీరు చిన్న అంకమ్మ, కుంచాల భూలక్ష్మి, ఏటి బాలకోటయ్య, గోరంట్ల కొండలు, మోపూరి రామారావు, యాదగిరి నాగేశ్వరావు, గోరంట్ల ప్రసాద్, నాగిశెట్టి వెంకటేష్, ఉప్పు రామాం జనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రానున్న ఎన్నికలలో టీడీపీ ఓటమి ఖాయం

ఈ సందర్భంగా పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ తిమ్మి శెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో చిలకలూరిపేట అసెంబ్లీ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ ఓటమి ఖాయమని పేర్కొన్నారు. ఇప్పటివరకు టీడీపీ నుంచి పోటీ చేసే అభ్యర్థి కూడా ఎవరో చెప్పుకోలేని దుస్థితిలో టీడీపీ ఉందన్నారు. ప్రత్తిపాటి పుల్లరావే కాదు మరే అభ్యర్థి వచ్చినా తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట అసెంబ్లీ స్థానంలో గెలిచే పరిస్థితి లేదన్నారు. టీడీపీ–జనసేన కూటమి నాయకులు ఎన్ని మాయ మాటలు చెప్పి ప్రలోభాలకు గురిచేయాలని చూసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొ న్నారు. ఈ నేపథ్యంలోనే కట్టుబడివారి పాలెం గ్రామం నుంచి 100మందికి పైగా నాయకులు, కార్యకర్తలు అందరం వైయస్సా ర్‌సీపీలో చేరినట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికలలో మల్లెల రాజేష్‌నాయుడుని చిలకలూరిపేట నియో జకవర్గం నుంచి గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. సేవాభావం కలిగిన వ్యక్తి రాజేష్‌నాయుడు ఎమ్మెల్యే అయితే చిలకలూరిపేట నియోజకవర్గానికి మంచి జరుగుతుందని కుల, మతాలకు అతీతంగా అందరికీ సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తా వేమలయ్య, కట్టుబడివారిపాలెం సర్పంచ్ ముత్యాల రామారావు, మాజీ సర్పంచ్ మేరం శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తపై వైసీపీ దాడి

శ్రీనివాసరావు రెండు కాళ్లు విరగగొట్టడం

వైసీపీ గూండా రాజకీయాలకు నిదర్శనం:డాక్టర్ చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్

రొంపిచర్ల మండలం తురుమెళ్ళ గ్రామంలో టీడీపీ కార్యకర్త గొల్లపూడి శ్రీనివాసరావు పై వైసిపి కార్యకర్తలు విచక్షణారహితంగా దాడి చేసి రెండు కాళ్లు విరగ్గొట్టారని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళ వారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్లపూడి శ్రీనివాస రావు పై వైసీపీ కార్యకర్తలు రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి రెండు కాళ్లు విరగొట్టడం వైసిపి గుండా రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రోత్బలం, పోలీసుల సహకారంతోనే ఐదుగురు వైసీపీ నాయకులు గొల్లపూడి రామారావు, గొల్లపూడి కొండయ్య,తిరుమల చంచారావు, తిరుమల కోటేశ్వరరావు,ఒక గుర్తు తెలియని వ్యక్తి శ్రీనివాసరావు పై జరిగిన దాడిలో పాల్గొన్నట్టు తెలిపారు.ఈ దాడికి తురూమెళ్ళ గ్రామ సర్పంచ్ గాజుల మాణిక్యరావు,గాజుల చిన్న కోటేశ్వరరావు, కాటం నాగాంజనేయులు సహాయ సహకారాలు అందించారని ఆరోపించారు. వైసీపీ గుండాలు టీడీపీ కార్యకర్త పై జరిపిన దాడి పై జిల్లా ఎస్పీ న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దాడి చేసిన వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణా మాలు ఉంటాయని పోలీస్ శాఖను హెచ్చరించారు. తురుమెళ్ళ గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గం పై వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి దాడులు జరుగుతున్నా యని ఎస్పీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపో వడం వల్లనే దాడులు పెరుగుతున్నాయని శ్రీనివాసరావు పై జరిగిన దాడికి జిల్లా ఎస్పీ నైతిక బాధ్యత వహించాల న్నారు. తురుమెళ్ళ,అలవాల లాంటి గొడవలు చెలరేగే గ్రామాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయమని ఎస్పీ కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా లాభం లేకుండా పోయిందని వాపోయారు. ఎమ్మెల్యే మాటలు విని వైసీపీ గుండాలు రెచ్చిపోయి టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని వైసీపీ గుండాలను హెచ్చరించారు.ఈ సమావేశంలో రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు పులుకూరి జగ్గయ్య,నరసరావుపేట మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు,గ్రామ నాయకులు లింగరావు, న్యాయవాదులు సీతారామాంజనేయులు, సురేష్, చక్రపాణి,మడక ప్రసాద్,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 4న పల్స్ పోలియో




నరసరావుపేట మేజర్‌న్యూస్

జిల్లాలోని వైద్యాధికారులు, పర్యవేక్షకులకు మార్చి నెల నాలుగవ తేదీన జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం గురించి మరియు వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ గురించి పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు శిక్షణా కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి సివిలియన్స్ మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు. సభ అనంతరం సర్వేలెన్సు మెడికల్ ఆఫీసర్ జరగబోవు పల్స్ పోలియో మినైజేషన్ కార్యక్రమము యొక్క నిర్వహణ గురించి మరియు ప్రణాళికల తయారి గురించి విపులంగా వివరించారు. ముఖ్యంగా హైరిస్క్ ప్రాంతాలైన ఇటుక బట్టీలు పట్టణ మురికివాడలు మరియు భవన నిర్మాణ కార్మికులు ఉండే ప్రదేశాలు జాలర్లు ఉండే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంత ములను ఉన్నటువంటి అర్హులైన ఐదు సంవత్సరంలలోపు పిల్లలందరికీ ఏ ఒక్కరు కూడా మిగలకుండా పోలియో టీకాలు ఇప్పించవలసినదిగా తెలిపారు. అలాగే బస్టాండ్ రైల్వే స్టేషన్స్ జనాభా సంచరించే ప్రాంతాలైన రెడ్డిగా ఉండే దేవాలయాలు సంతలు ఇలాంటి ప్రాంతాలలో కూడా నిఘా ఉంచి ఎవరైనా పిల్లలు దొరికినట్లయితే వారిని కూడా పోలియో చుక్కలు వేయించవలసినదిగా తెలియజేశారు. అలాగే మధ్యాహ్నం తరువాత వ్యాక్సిన్ డిసీజెస్ అయినా పోలియో మెజిల్స్ రుబెల్లా డిఫ్తీరియా గోరింట దగ్గు శిశుధనుర్వాతము ఈ వ్యాధులను నివారించడంలో వ్యాక్సిన్ లేక పాత్ర, ఆరోగ్య కార్యకర్తల మరియు వైద్య అధికారుల యొక్క నిఘా ఏ మేరకు పనికి వస్తుందో అన్ని విషయాలను సవివరంగా తెలియజేశారు.

## జగన్‌ను సాగనంపేందుకు సమాయత్తం అవుదాం: అర్తిమల్ల రమేష్



పెదకూరపాడు మేజర్‌న్యూస్:

అమరావతిని అటకెక్కించాడు.. పోలవరం ప్రాజెక్టును ముంచేశాడు.. నిరుద్యోగులను మోసగించాడు. ఈ తుగ్లక్ సీఎం జగన్ పాలనను ఇక సాగనంపేందుకు అందరూ సమాయత్తం కావాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి అబ్బరాజుపాలెం గ్రామంలో “మన ఇంటికి మన కొమ్మాలపాటి” కార్యక్రమం నిర్వహించారు.. సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలంటే సీఎంగా చంద్రబాబును ఎమ్మెల్యేగా కొమ్మాలపాటి శ్రీధర్‌ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టీడీపీ మినీ మేనిఫెస్టో పై విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలైన మహాశక్తి, ఇంటింటికి సురక్షిత మంచినీరు, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాత, పూర్ టు రిచ్ పై అవగాహన కల్పించారు. మన ఇంటికి మన కొమ్మాలపాటి స్టిక్కర్లను ప్రతి గృహానికి అంటించారు. కార్యక్రమంలో నేతలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, మద్దినేని సత్యం, వడ్లమూడి అప్పారావు, గంగినేని లీలా వతి, షేక్ ముంతాజ్, ఎలమంచిలి అరుణ, కొండవీటి ప్రసాద్, మోదుగుల చంద్రం, ఘట్టమనేని భాస్కర్, సరిపూడి కృష్ణకుమారి, మక్కెన సాగర్, నెల్లూరి మల్లికార్జున్, వెల్లలచెరువు సురేష్, రాయపాటి మహంకాళి తదితరులు ఉన్నారు.